
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 01-01-2026 సంపుటి : 1 సంచిక : 112 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



## వైకుంఠ ఏకాదశి.. తెలుగు రాష్ట్రాల్లో


# ఆలయాల వద్ద భక్తుల రద్దీ

- తిరుమల శ్రీవారి ఆలయం వద్ద రద్దీ..
- తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు
- భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు
- ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు...

2లో

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహా విష్ణువు దర్శనానికి తరలివస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం వేడుక ప్రారంభమైంది. ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి వారు, గజ వాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి దర్శనమిచ్చారు.

**భద్రాచలంలో..** విశాఖ జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార



## గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు

# మారాలి

- ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలి
- వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలి
- క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం
- కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం...
- జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే...
- జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే...
- నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ :** ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. "క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య ప నుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు

..2వ పేజీలో

## ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటు..

# నేటి నుంచి అమల్లోకి..!!

**రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ విడుదల చేసింది**

**రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ**

- అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తూ నోటిఫికేషన్ వెలువడింది
- రాష్ట్రంలో కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటయ్యాయి..
- రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దులు మార్పు చేస్తూ తుది నోటిఫికేషన్ జారీ అయింది
- మొత్తంగా రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 26 నుంచి 28కి పెరిగింది




**అమరావతి:** రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ విడుదల చేసింది. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తూ నోటిఫికేషన్ వెలువడింది. వీటితో పాటు రాష్ట్రంలో కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటయ్యాయి. రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దులు మార్పు చేస్తూ తుది నోటిఫికేషన్ జారీ అయింది. రేపట్నుంచి కొత్త జిల్లాల ఏర్పాటు అమల్లోకి తీసుకొస్తూ తుది ఉత్తర్వులు జారీ అయ్యాయి. మొత్తంగా రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 26 నుంచి 28కి పెరిగింది.



ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో రెండు కొత్త జిల్లాలు ఏర్పాటుకు సోమవారం కేబినెట్ ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. దీంతో పాటు ఒక జిల్లా కేంద్రంను మరోక ప్రాంతానికి మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాలు ఎప్పటినుంచి అమల్లోకి వస్తాయనే దానిపై ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త జిల్లాలు డిసెంబర్ 31 నుంచే అమల్లోకి వస్తాయని పేర్కొంది.

## పుతిన్ ఇంటిపై డ్రోన్లతో ఉక్రెయిన్...

# దాడికి యత్నం..!!

### స్పందించిన ప్రధాని మోదీ..

- రష్యా వాయువ్య ప్రాంతంలోని పుతిన్ నివాసంపై 91 డ్రోన్లతో దాడి జరిగింది
- దాడుల వార్తలపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు
- శాంతిస్థాపన కోసం సాగుతున్న యత్నాలపైనే అన్నిపక్షాలు దృష్టిపెట్టాలని మోదీ పిలుపు
- అన్నింటినీ నిర్వీర్యం చేశామని, ఇంటికి ఎటువంటి నష్టం కలగలేదని వెల్లడి
- ఉక్రెయిన్‌పై సరైన సమయంలో దాడిచేసే హక్కు తమకు ఉందని స్పష్టం
- ఇరు దేశాలు సంయమనం పాటించాలని, దౌత్యంపై తిరిగి దృష్టి పెట్టాలని పిలుపు


2లో

పుతిన్ ఇంటిపై ఉక్రెయిన్ దాడిచేసినట్టు రష్యా ఆరోపిస్తోంది. రష్యా వాయువ్య ప్రాంతంలోని పుతిన్ నివాసంపై 91 డ్రోన్లతో దాడి జరిగిందని రష్యా చెబుతోంది. దాడుల వార్తలపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిస్థాపన కోసం సాగుతున్న యత్నాలపైనే అన్నిపక్షాలు దృష్టిపెట్టాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

రష్యా, ఉక్రెయిన్ మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. ఇప్పటికే.. సుధీర్ఘకాలంగా యుద్ధం జరగుతుండగా.. తాజాగా.. ఉక్రెయిన్.. ఏకంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై దాడికి ప్రయత్నించడం కలకలం రేపింది. రష్యాలోని నోవ్‌గొరాడ్ ప్రాంత గ్రామంలో ఉన్న పుతిన్ ఇంటిపై ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని రష్యా పేర్కొంది.. మొత్తం 91 డ్రోన్లను ఆ



దేశం ప్రయోగించినట్లు రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ తెలిపారు. అయితే అన్నింటినీ నిర్వీర్యం చేశామని, ఇంటికి ఎటువంటి నష్టం కలగలేదని వెల్లడించారు. అయితే.. ఉక్రెయిన్‌పై సరైన సమయంలో దాడిచేసే హక్కు తమకు ఉందని స్పష్టంచేశారు. శాంతి చర్చలకు విఘాతం కలిగించే దాడి ఇదని.. తాము చూస్తూ ఊరుకోమంటూ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ వ్యాఖ్యానించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న తాజా పరిణామాలపై మంగళవారం



## శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు

# పవన్ శంకుస్థాపన..!!

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరు
- కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ.20.77 కోట్ల
- అంచనా వ్యయంతో ఈ పనులకు పవన్ శ్రీకారం చుట్టారు
- ఇటీవల రాజోలులో తన పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం
- 35 రోజుల్లోపే ఈ సమస్యకు సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పరిష్కారం

**అమరావతి:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులకు పవన్ శ్రీకారం చుట్టారు. ఇటీవల రాజోలులో తన పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను



పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. 35 రోజుల్లోపే ఈ సమస్యకు సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పరిష్కారం చూపినట్లు జనసేన పార్టీ పేర్కొంది.

# కేవలం రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షలు మీ సొంతం..

## పోస్టాఫీస్‌లో ఎవరికీ తెలియని అద్భుత స్కీమ్.. ఛాన్స్ మిస్సవ్వకండి

**బ్యాంకులకు పోటీగా పోస్టల్ శాఖ ప్రజలకు లాభం చేకూర్చేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగా పోస్టాఫీసులో ఓ ప్రమాద బీమా ప్లాన్ అందుబాటులో ఉంది. ఇందులో మీరు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. దీని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.**

ప్రజలు తమ డబ్బులను పొదుపు చేసుకునేందుకు బ్యాంకులు, పోస్టాఫీసుల్లో అనేక స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నాయి. వీటి ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయంతో పొందవచ్చు. దీంతో పాటు వీటిల్లో పెట్టే పెట్టుబడికి 100 శాతం భద్రత ఉంటుంది. ఇలాంటి ప్రయోజనాలు ఎన్నో ఉన్నప్పటికీ చాలామందికి తెలియక ఉపయోగించుకోరు. ఈ స్కీమ్స్ గురించి ప్రజలకు బ్యాంకులు, పోస్టాఫీసులు విస్తృతంగా ప్రచారం చేయకపోవదంతో ప్రజలను అవగాహన ఉండటం లేదు. పోస్టాఫీస్‌లో సామాన్య ప్రజల కోసం అద్భుత ప్రమాద బీమా పథకం ఒకటి అందుబాటులో ఉంది. దీని ప్రయోజాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**వ్యక్తిగత ప్రమాద బీమా పథకం..** ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. హెల్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ప్లస్ అనే రెండు విభాగాల్లో మొత్తం 3 పథకాలను అందిస్తుంది. టాటా ఏఐజీ, బజాజ్ అలియాంజ్ సంస్థలతో భాగస్వామ్యంతో ఈ ప్లాన్లు



అమలు చేస్తోంది. 16 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఈ పథకంలో చేరడానికి అర్హులు. సంవత్సరానికి ఒకేసారి ప్రీమియం చెల్లించే వెసులుబాటు ఉంది. తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజీ ఇందులో పొందవచ్చు. ఒక వ్యక్తికి రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షల వరకు బీమా కవరేజ్ లభిస్తుంది. వాహనాల డ్రైవర్లు, గిగ్ వర్కర్లకు ఈ ప్రమాద బీమా ప్లాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

**హెల్త్ ప్లస్ ఆప్షన్ 1...** ఈ ప్లాన్ రూ.5 లక్షల బీమాను అందిస్తుంది. ప్రమాదశాత్తూ మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినా కుటుంబానికి పూర్తి సాయం అందుతుంది. దీనికి వార్షిక ప్రీమియం రూ.355 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

**హెల్త్ ప్లస్ ఆప్షన్ 2...** ఈ ప్లాన్ తీసుకున్న వ్యక్తికి రూ.10 లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. వార్షిక ప్రీమియం రూ.555 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. బీమా తీసుకున్న వ్యక్తి మరణిస్తే కుటుంబానికి రూ.10 లక్షలు అందుతుంది. ఇక హెల్త్ ప్లస్ ఆప్షన్ 3 ఎంచుకుంటే రూ.15 లక్షల బీమా అందుతుంది. దీని ప్రీమియం రూ.755గా ఉంది.

**ఎలా తీసుకోవాలి..?...** మీ దగ్గర్లోని పోస్టాఫీసుల ద్వారా ఈ పాలసీ తీసుకోవచ్చు. ఇక ఇక పోస్టల్ శాఖ సేవింగ్ అకౌంట్ ఉన్నవారు ఇండియన్ పోస్ట్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక పోస్టల్ శాఖ ఉద్యోగిని సంప్రదించి కూడా పాలసీ తీసుకోవచ్చు.

## పుతిన్ ఇంటిపై డ్రోన్లతో ఉక్రెయిన్

# దాడికి యత్నం..!!

**(మొదటిపేజి తరువాయి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసాన్ని లక్ష్యంగా చేసుకున్నారనే వార్తలు ఆందోళన కలిగించాయని, ఇరు దేశాలు సంయమనం పాటించాలని, దౌత్యంపై తిరిగి దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఘర్షణలకు ముగింపు పలకడం, శాంతి సాధనకు ప్రస్తుతం కొనసాగుతున్న దౌత్య ప్రయత్నం.. అత్యంత ఆచరణీయ మార్గమన్న ప్రధాని మోదీ.. అన్ని భాగస్వామ్య పక్షాలు వీటిపైనే దృష్టి పెట్టాలని, విఘాతం కలిగించే చర్యలకు అన్ని వర్గాలు దూరంగా ఉండాలని ప్రధాని మోదీ కోరారు. కాగా.. పుతిన్ ఇంటిపై దాడి ఘటనపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా స్పందించారు.. ఉక్రెయిన్ పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. దీని గురించి పుతిన్ తనకు వెల్లడించారని తెలిపారు. ఉక్రెయిన్ చర్య తనకు ఆగ్రహం తెప్పించిందతీ.. దాడి చేయడం సరికాదంటూ వ్యాఖ్యానించారు. అంతకుముందు.. మాస్కో సెయింట్ పీటర్స్‌బర్గ్ మధ్య ఉన్న అధ్యక్షుడు పుతిన్ రాష్ట్ర నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడిని ప్రారంభించిందని రష్యా పేర్కొంది. రాయిటర్స్ ప్రకారం, డిసెంబర్ 28-29 తేదీలలో నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని నివాసంపై 91 లాంగ్-రేంజ్ డ్రోన్‌లతో కాల్పులు జరిగాయని, అవన్నీ రష్యన్ వైమానిక రక్షణ దళాలు అడ్డగించి నాశనం చేశాయని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఆరోపించారు.

## వైకుంఠ ఏకాదశి.. తెలుగు రాష్ట్రాల్లో

# ఆలయాల వద్ద భక్తుల రద్దీ

**(మొదటిపేజి తరువాయి)** దర్శనం వైభవోపేతంగా ప్రారంభమైంది. సింహాద్రి నాథుడు వైకుంఠ నారాయణుడి అలంకరణలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఆలయ అనువంశిక



ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ పి.గణబాబు స్వామి వారిని దర్శించుకున్నారు.

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు...** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీనటుడు చిరంజీవి, ఆయన కుటుంబ సభ్యులు, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్లా, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్లా, సినీనటుడు నారా రోహిత్ దంపతులు, క్రికెటర్ తిలక్ వర్మ, సినీ నిర్మాత డీవీవీ దానయ్య తదితరులు దర్శించుకున్నారు.

## గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి

**(మొదటిపేజి తరువాయి)** చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజీల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలి" అని ఆదేశించారు.

## సంక్రాంతికి మరో 11 ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే

**హైదరాబాద్:** ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సంక్రాంతి పండగకు దక్షిణ మధ్య రైల్వే (SCR) మరికొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటికే ప్రకటించిన రైళ్లకు అదనంగా మరో 11



ట్రైన్లను నడపనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 7 నుంచి 12వ తేదీ మధ్య కాకినాడ-వికారాబాద్, వికారాబాద్-పార్వతీపురం, పార్వతీపురం-వికారాబాద్, పార్వతీపురం-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-పార్వతీపురం, కాకినాడ టౌన్-వికారాబాద్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఆయా రైళ్లలో 1ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ కోచ్‌లతో పాటు సెకండ్ క్లాస్ కోచ్‌లు కూడా అందుబాటులో ఉంటాయయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఆయా రైళ్లకు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని పేర్కొంది.

## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం.. ఏర్పాట్లపై భక్తుల హర్షం

**తిరుమల:** తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలించారు. శ్రీవారి ఆలయం వద్ద భక్తులతో మమేకమై తితిదే కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై ఆరా తీశారు. వైకుంఠ ద్వార దర్శనం పూర్తి చేసుకొని ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులతో మాట్లాడారు. దర్శన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అభిప్రాయాలు



అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని పలువురు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. క్యూలైన్లలో తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు నిరంతరాయంగా అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నాదనీరాజనం వేదికపై కళాకారుల నృత్య ప్రదర్శనలు, శ్రీ రంగనాథస్వామి ఆలయ సెట్టింగును ఛైర్మన్, బోర్డు సభ్యులు వీక్షించారు.

# బంగారం ధరలపై ఊరటనిచ్చే న్యూస్.. కొద్ది రోజుల్లో మరింత తగ్గుతాయా..?

**బంగారం ధరలు గత కొద్దిరోజులుగా భారీగా కుప్పకూలుతూ వస్తోన్నాయి. దీంతో రానున్న రోజుల్లో మరింతగా పతనమవుతాయా అనే చర్చ నడుస్తోంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. దీని వెనుక అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అవేంటో చూద్దాం**

గత వారంలో భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. ఈ వారంలో శాంతించాయి. ఈ వారం నుంచి బంగారం ధరలు భారీగా పతనమవుతూ వస్తోన్నాయి. నూతన సంవత్సరం వేళ పసిడి ధరలు కుప్పకూలడం కొనుగోలుదారులకు ఊరటనిస్తోంది. ధర తగ్గుతుండటంతో బంగారం కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. బంగారం ధర 1.7 శాతం తగ్గగా.. వెండి ధరలు 3 శాతానికిపైగా ధమాల్ అయ్యాయి. అయితే మొన్నటిపెరుగుతూ వచ్చిన ధరలు ఉన్నట్లుండి ఒక్కసారిగా డౌన్ అవ్వడం వెనుక కారణాలు ఏంటనే చర్చ జరుగుతోంది. ఇందుకు అంతర్జాతీయంగా అనేక రీజన్స్ ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కొన్ని సంఘటనలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. దీంతో



ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ముగిసిపోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. శాంతి ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించడంతో పాటు త్వరలో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ముగిసిపోతుందనే చర్చ నడుస్తోంది. ధరల తగ్గుదలకు ఇదొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇక డిసెంబర్ 31న విడుదల కానున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ మీటింగ్ మినిట్స్ కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించే అవకాశ ముందని గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. దీనిపై సరైన స్పష్టత లేకపోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్న క్రమంలో గోల్డ్, వెండి రేట్లు తగ్గుముఖం పడుతున్నాయి.

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఎండ్ కార్డ్ పడితే బంగారం ధరలు భారీగా పడిపోనున్నాయి. అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సమయంలో పెట్టుబడిదారులు బంగారంలో ఎక్కువ పెట్టుబడులు పెడతారు. దీని వల్ల బంగారం రేట్లు పెరుగుతాయి.

# చెవిలో గులిమి తీస్తున్నారా.. జాగ్రత్త!

**త్వరలోనే మీ గొంతు మూగబోవచ్చు..**

స్నానం చేసిన తర్వాత లేదా ఖాళీగా ఉన్నప్పుడు చెవిలో బడ్స్ పెట్టుకుని తిప్పడం చాలామందికి అలవాటు. ఇలా చేయడం వల్ల చెవిలోని మురికి (గులిమి) శు




భ్రపడుతుందని భావిస్తుంటారు. కానీ ఈ చిన్న అలవాటు మీ వినికిడి శక్తిని శాశ్వతంగా దూరం చేస్తుందని మీకు తెలుసా? చెవి శుభ్రత విషయంలో మనం చేసే పొరపాట్లు, వైద్యులు చెబుతున్న హెచ్చరికల గురించి ఈ కథనంలో వివరంగా తెలుసుకోండి.

చెవిలో గులిమి అనేది ఒక వ్యర్థం మాత్రమే కాదు.. అది మన వినికిడి వ్యవస్థను కాపాడే ఒక కవచం. దీనిని తొలగించడానికి కాటన్ బడ్స్, పిన్నులు లేదా ఇతర వస్తువులను వాడటం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ. 70 శాతానికి పైగా చెవి గాయాలకు ఈ బడ్స్ వాడకమే కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు చెవులను ఎలా శుభ్రం చేసుకోవాలి? ప్రకృతి సిద్ధంగా చెవి తనను తాను ఎలా కాపాడుకుంటుంది? అనే ఆసక్తికర విషయాలు మీకోసం.

**లోపలికి నెట్టే ప్రమాదం:** మనం వాడే కాటన్ బడ్స్ చెవిలోని గులిమిని బయటకు తీయడానికి బదులుగా, దానిని మరింత లోపలికి నెడతాయి. దీనివల్ల లోపల ఉండే సున్నితమైన కర్ణభేరి దెబ్బతినే అవకాశం ఉంది. గులిమి లోపలికి వెళ్లడం వల్ల తీవ్రమైన నొప్పి, ఇన్ఫెక్షన్లు తలెత్తుతాయి. క్రమంగా ఇది వినికిడి లోపానికి దారితీస్తుంది.

**సహజమైన రక్షణ కవచం:** నిజానికి చెవిలో ఉండే గులిమి ఒక మురికి కాదు. అది దుమ్ము, ధూళి, బ్యాక్టీరియా మెదడు వైపు వెళ్లకుండా అడ్డుకునే ఒక రక్షణ కవచం. ప్రకృతి సిద్ధంగా చెవి తనను తాను శుభ్రం చేసుకునే గుణాన్ని కలిగి ఉంటుంది. మనం మాట్లాడుతున్నప్పుడు లేదా ఆహారం నములుతున్నప్పుడు చెవిలోని గులిమి సహజంగానే బయటకు వచ్చేస్తుంది. దీనిని ప్రత్యేకంగా శుభ్రం చేయాల్సిన అవసరం లేదు.

**ఇతర వస్తువుల వాడకం - ఇన్ఫెక్షన్ల ముప్పు:** కొందరు పిన్నులు, అగ్గిపుల్లలు లేదా ఇతర పదునైన వస్తువులను చెవిలో పెడుతుంటారు. వీటివల్ల చెవిలోని సున్నితమైన చర్మంపై గాయాలు అవుతాయి. బయటి వస్తువుల ద్వారా బ్యాక్టీరియా లోపలికి ప్రవేశించి వాపు, చీము పట్టడం వంటి సమస్యలను కలిగిస్తుంది. వైద్యుల సలహా: చెవిలో విపరీతమైన నొప్పి ఉన్నా.. గులిమి గడ్డకట్టి వినికిడి తగ్గినట్టు అనిపించినా సొంత ప్రయోగాలు చేయకూడదు. వెంటనే నిపుణులైన వైద్యుడిని సంప్రదిస్తే, వారు సురక్షితమైన పరికరాలతో చెవికి ఎటువంటి హాని కలగకుండా శుభ్రం చేస్తారు.

# ఆంధ్రా మిర్చి ఘాటుకు అమెరికా ఫిదా..

**రైతులతో విదేశీ కంపెనీల మెగా డీల్..**

**ఆంధ్ర మిర్చి ఘాటు అమెరికాను తాకింది. ప్రతి ఏడాది వేల టన్నులు మిర్చి కారం యూరోపియన్ దేశాలకు ఎగుమతి అవుతుంది. ఇండియా నుండి 2025లో 7.15 లక్షల టన్నుల మిర్చి విదేశాలకు ఎగుమతి అవ్వగా, అందులో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుండే 44శాతం ఉండడం గమనార్హం. మిర్చి ఎగుమతితో కేంద్రానికి రూ.11 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ప్రధానంగా ఆంధ్రా మిర్చి కోసం విదేశీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రా మిర్చికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతుంది.**



ఆంధ్రాలో సారవంతమైన నేల, మిర్చి పంటకు అనువుగా ఉండడంతో ఈ ప్రాంతంలో మిరప పంట ఎక్కువగా పండుతుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల్లో మిరప పంటను రైతులు ఎక్కువగా పండిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా గుంటూరు ఎన్టీఆర్ జిల్లాలో నాణ్యమైన మిర్చి సాగు అవుతుండడంతో వ్యాపారులు ఈ మిర్చిని విదేశాలకు ఎగుమతి చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ఉండడంతో రైతులు కూడా ఆంధ్రా రైతులు మిర్చి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పండిస్తున్న మిర్చి ప్రపంచ దేశాలలో మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా గుంటూరు సన్నం, బ్యాడి, తేజ, 334, ముండు ఈ ఐదు రకాలను అంతర్జాతీయ కొనుగోలుదారులు ఇష్టపడుతుంటారు. మన దేశంలో పండే ఎర్ర మిరపకాయలు మన మార్కెట్ ను ప్రపంచంలో ప్రధాన ఉత్పత్తుల్లో భాగంగా నిలుపుతున్నాయి. ప్రపంచ దేశాలలో బహుళ పరిశ్రమలలో మన మిర్చి కీలక పాత్ర పోషిస్తుంది. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి సాసులు, సీజనింగులు, మసాలా మిశ్రమాలు వాడుతుంటారు. ఫార్మా సూటికల్స్‌కు సంబంధించి వివిధ రకాల నొప్పి నివారణ క్రీమ్ లకు, బరువు తగ్గించే సప్లిమెంట్లకు, రోగ నిరోధక మందులలో కీలకంగా ఉపయోగిస్తారు. సౌందర్య సాధనాలలో మిర్చి సారాన్ని చర్మ సంరక్షణ ఉత్పత్తులకు, జుట్టు పెరుగుదల చికిత్సలలో వాడుతారు. కొన్ని ఆల్కహాలిక్, నాన్ ఆల్కహాలిక్ పానీయాలలో కారంగా ఉండే రుచి కోసం కూడా వాడతారు. తెగులు నియంత్రణకు మిర్చిలో ఉండే యాంటీ మైక్రోబయాల్ లక్షణాల కారణంగా, సహజ పురుగుమందుల్లో ఈ మిర్చి కారాన్ని ఉపయోగిస్తారు. యునైటెడ్ స్టేట్స్, ఆస్ట్రేలియా, కెనడా, వియత్నాం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, చైనా, బంగ్లాదేశ్, మలేషియా లాంటి దేశాలకు మిర్చి ఎగుమతి అవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మిర్చి డిమాండ్‌కు తగ్గట్టు నాణ్యమైన మిరపకాయలను పండిస్తూ ఇండియా ప్రతి ఏడాది ఎగుమతులను పెంచుతుంది. అయితే ఇప్పుడు డైరెక్ట్ గా విదేశీ కంపెనీలు భారతదేశంలో ఏపీ తెలంగాణలలో పాగా వేస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో మిర్చి రైతులతో విదేశీ కంపెనీలు ఒప్పందాలు చేసుకొని పంటను దగ్గరుండి పండిస్తున్నారు. ఎక్కువ పురుగులు మందులు వాడకుండా ఆర్గానిక్ పంటలాగా మిర్చీని పండిస్తున్నారు. వేర్వేరు ప్రాంతాలనుండి సేకరించిన మిర్చి ని గ్రేడులుగా విభజిస్తారు. హైద్రాబాద్ తరలించి ఫ్యాక్టరి లో మిర్చీని పౌడర్‌గా చేస్తారు. ఆ కారాన్ని అమెరికాకు ఎగుమతి చేస్తారు. ఇప్పటికే వాళ్ల స్కీమ్స్‌కి ఆకర్షితులై రైతులు పెద్ద ఎత్తున మిర్చిని విదేశీ కంపెనీలకు అమ్ముతున్నారు. ప్రత్యేకించి ఆంధ్రలో మిర్చి పంట పండించే వారికీ డిమాండ్ బాగా పెరిగింది. ఇక్కడ వాతావరణం బాగుంటుంది. మిర్చి పొలాలు బాగున్నాయి. పండిన మిర్చీని కంపెనీల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. విదేశీ కంపెనీలలో చేరడం ఆనందంగా ఉందని.. మిగిలిన వారి కంటే ఎక్కువ లాభాలు వస్తున్నాయని, తమకు పంట ధర ముందుగా నిర్ణయించి లాభం, నష్టం సంబంధం లేకుండా చెప్పిన ధరకు మిర్చిని కొనుగోలు చేస్తారని రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంట వేసిన దగ్గర నుండి అన్నీ కంపెనీ వాళ్లే చూసుకుంటారు. కంపెనీ సిబ్బంది పంటని పర్యవేక్షిస్తారు. వాళ్ళు చెప్పినట్లు పురుగుల మందులు ఎక్కువ వాడకుండా.. కంపెనీ వాళ్ల సలహా మేరకు రైతులు పంట పండిస్తున్నారు. ఆంధ్ర మిర్చి కారాన్ని సాస్‌లకు, మసాలాలకు, కేఎఫ్‌సీ మసాలాలకు వాడతారు. ఫార్మా కంపెనీలు, యూఎస్‌తోపాటు పలు దేశాలలో ఆంధ్ర మిర్చికి మంచి డిమాండ్ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల రైతుల దగ్గర సేకరించిన మిర్చీని గ్రేడులుగా విభజించి హైదరాబాద్‌లోని కంపెనీ ఫ్యాక్టరీలో స్టోర్ చేసి అక్కడ నుండి విదేశాలకు తరలిస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు. మిర్చి పంటను కొనేందుకు విదేశీ ప్రతినిధులు వస్తుండడంతో ఎన్టీఆర్ జిల్లా రైతులలో ఆనందం కనిపిస్తుంది. మేము పండించిన పంటకు గిట్టుబాటు ధర తో పాటు మా మిర్చి విదేశాలకు ఎగుమతి అవుతున్నందుకు గర్వంగా ఉందని రైతులు అంటున్నారు.

# నూతన ఏడాది కానుకగా పుస్తకాలు ఇవ్వండి




ఆరాటోలకు దూరంగా విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ క ృతికా శుక్లా అన్నారు.నూతన సంవత్సరం సందరరేగా జనవరి 1న తనను కలవడానికి వచ్చే వారు పూలగుచ్చాలు, పండ్లు, స్వీట్లు, శాలువాలు తీసుకురావద్దని పల్నాడు జిల్లా కలెక్టర్ క ృతికా శుక్లా ప్రజలను కోరారు.వాటికి బదులుగా ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను విరాళంగా అందించాలని ఆమె సూచించారు.సేకరించిన పుస్తకాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల లైబ్రరీలకు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.నూతన సంవత్సరాన్ని ఆరాటోలతో కాకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో ప్రారంభించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.

– పల్నాడు జిల్లా పెదకూరపాడు రేపటి కోసం.



మండలం ఆనందపేటలో ఇన్‌ఛార్జ్ కార్యదర్శి వెంకటరాయుడు ఆధ్వర్యంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ బుధవారం ఉదయమే ప్రారంభమైంది. వేలిముద్రలు పడని వ ృద్ధులకు 'ఐరిస్' గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేసి అధికారులు అండగా నిలిచారు. నూతన సంవత్సరానికి ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేయడంతో.. పండుగ పూట చేతికి నగదు అందడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పెన్షనర్లకు 5నుంచి లైఫ్ సర్టిఫికెట్.



రాష్ట్ర ప్రభుత్వపెన్షన్నర్ల కు జనవరి 5 వ తేది నుండి ఫిబ్రవరి 29 వ తేది వరకు అమరావతి పెన్షనర్ల సంఘ కార్యాలయం నందు లైఫ్ సర్టిఫికెట్స్ అందిస్తామని పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు ఎన్. నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వర రావు లు తెలిపారు. పెన్షనర్స్ అందరికి ఉచితం గా ఇవ్వనున్నట్లు చెప్పారు. అమరావతి పెదకూరపాడు మండలాల లోని పెన్షనర్స్ అందరు ఈ సదుపాయాన్ని ఉపయోగించు కోవాలని కోరుకుంటన్నాము

# ఏపీటిఎఫ్ క్యాండర్ ఆవిష్కరించిన ఉపాధ్యాయులు.




నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ను మంగళవారం ఏపిటిఎఫ్ మండలం అధ్యక్షులు కేళావతు శివా నాయక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అగ్నిగుండాలలో పాఠశాలేతర సమయంలో లాంచనంగా ప్రారంభించారు.మండలంలోని విద్యావనరులు కేంద్రానికి,పాఠాలల సముదాయ,జిల్లా పరిషత్ ఉన్నత,ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు మరియు ఉపాధ్యాయులకు వ్యక్తిగతం క్యాలెండర్లు,లీవ్ అప్లై చేసుకునేందుకు పుస్తకాలు అందజేశారు.ఈ సందరరేగా అధ్యక్షులు శివా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం ఎపిటిఎఫ్ సంఘం క ృషి చేస్తుందన్నారు.మంలంలో ఉపాధ్యాయ సమస్యలు తమ సంఘం ద ృష్టికి తీసుకొచ్చినట్లైతే వారి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేసేందుకు మరో అడుగు ముందుకు-ఎమ్మెల్యే.



నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మై టిడిపి యాప్ ద్వారా విజయవంతం చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపుగా ప్రశంసాపత్రాలను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు .ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టెక్నాలజీ ఆధారంగా ముందుగా గుర్తింపు పొందిన వారితో పాటు ప్రతి కార్యకర్త కూడా పార్టీకి బలమే అన్న నమ్మకంతో అందరికీ విడతలవారీగా న్యాయం జరుగుతుందని అన్నారు. వచ్చే ఏడాదిలో కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తూ, పార్టీని ఇంకా బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామని తెలియజేశారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.



మండలం ఆనందపేటలో ఇన్‌ఛార్జ్ కార్యదర్శి వెంకటరాయుడు ఆధ్వర్యంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ బుధవారం ఉదయమే ప్రారంభమైంది. వేలిముద్రలు పడని వ ృద్ధులకు 'ఐరిస్' గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేసి అధికారులు అండగా నిలిచారు. నూతన సంవత్సరానికి ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేయడంతో.. పండుగ పూట చేతికి నగదు అందడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రొంపిచర్లలో 10 మందికి రౌడీషీట్లు రద్దు



రొంపిచర్ల పోలీస్ స్టేషన్ ను నరసరావుపేట డిఎస్పీ హనుమంతరావు నిన్న సందర్శించారు. స్టేషన్లోని రికార్డులు, శాంతిభద్రతల పరిస్థితులను క్షుణ?ంగా పరిశీలించారు.స్టేషన్ పరిధిలో ఉన్న 26 మంది రౌడీషీటర్ల ప్రవర్తనను పర్యవేక్షించారు. వీరిలో కొంతకాలంగా ఎటువంటి నేరాలకు పాల్పడకుండా, సత్ప్రవర్తనతో ఉన్న 10 మందికి రౌడీషీట్లను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మార్పును గమనించిన మీదటే ఈ నిర?యం తీసుకున్నట్లు తెలిపారు.

# కలకలం రేపిన  బ్లాస్టింగ్స్



ఫిరంగిపురం మండలం గొల్లపాలెంలో వారి బ్లాస్టింగ్ కలకలం రేపాయి. గత వారం రోజులుగా చేపట్టిన భారీ పేలుళ్లకు రాళ్లు ఎగిసి నివాసలపై పడ్డాయి. సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వారి దాటికి ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బతుకుతున్నామని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం కు వినతిపత్రం అందజేశారు.

# నూతన సంవత్సర  శుభాకాంక్షలు తెలిపిన ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్



శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి నింపాలని ఆయన ఆకాంక్షించారు.భగవాన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆశీస్సులతో 2026 సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలు, విజయాలు తీసుకురావాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కుటుంబాల్లో ఐక్యత, ప్రేమాభిమానాలు పెరిగి, సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు.శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులందరికీ దేవుడి కృప ఎల్లవేళలా ఉండాలని, ఆలయ పరిరక్షణతో పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా ధర్మకర్తల మండలి కృషి కొనసాగుతుందని కొట్టేసాయి ప్రసాద్ గారు తెలిపారు.నూతన సంవత్సరంలో యువత విద్యా, ఉద్యోగ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, మహిళలు ప్రతి రంగంలో ముందుండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ మరోసారి నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీకాళహస్తి ప్రజలకు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి




శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నూతన సంవత్సరం 2026 సందర్భంగా శ్రీకాళహస్తి ప్రజలను ఉద్దేశిస్తూ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి ఇంటికి సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో 2026 సంవత్సరం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు నింపాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. గత సంవత్సరంలో ప్రజల సహకారంతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పాలన సాగించాలని ఆయన తెలిపారు. రైతులు సుభిక్షంగా ఉండాలని, యువత విద్యా ఉద్యోగ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగాలని కోరారు. అలాగే పేదలు, బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా మరింత మేలు చేకూరేలా తన కృషి నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

నూతన సంవత్సరంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. చివరగా మరోసారి శ్రీకాళహస్తి ప్రజలందరికీ నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్



శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నూతన ఆంగ్ల సంవత్సరం 2026 శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు మరియు సమగ్ర అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలో ఎదురైన సవాళ్లను అధిగమించి, రాబోయే రోజుల్లో ప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్య మరింత చేరువై, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అట్టడుగు వర్గాల వరకు తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీ బాబును పరామర్శించిన బొజ్జల బృందమ్మ

శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ  చెన్న ఎరికింజేరి %ఖు% మల్టీ స్పెషలిటీ



హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు ఢిల్లీ బాబు ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఢిల్లీ బాబు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న బృందమ్మ , ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, చికిత్సకు సంబంధించిన ఎటువంటి సహాయం కావాలన్నా తాను ముందుండి సహకరిస్తానని భరోసా ఇచ్చారు. బృందమ్మ  ఆప్యాయత, ఆదరణ చూసి ఢిల్లీ బాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొజ్జల ఏడాది సుపరిపాలన అభివృద్ధి దిశగా శ్రీకాళహస్తి నియోజకవర్గం

### శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఎన్నెన్నో

**- పేదల వైద్యానికి అండగా సహాయం**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుపేదల వైద్య ఖర్చులకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3,36,68,756/-లను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. దీంతో అనేక కుటుంబాలకు ప్రాణాధారం లభించింది.



**- రక్షిత తాగునీటి కల సాకారంగా మారిన హామీ**
నియోజకవర్గం వ్యాప్తంగా రక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.50 లక్షల - నిధులతో 40కి పైగా ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల హామీ మేరకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 150 బోర్లను ఏర్పాటు చేసి ప్రజల నీటి కష్టాలను తొలగించారు.

**- రైతు సంక్షేమానికి పెద్దపీట**
వ్యవసాయ పనులను సులభతరం చేసే ఆధునిక యంత్రాలు, పరికరాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నారు.

**- రైతుల ఆరోగ్యానికి రక్షణ డ్రోన్ స్ప్రేయర్లు**
క్రిమిసంహారక మందుల పిచికారీ వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను నివారించేందుకు 80 శాతం సబ్సిడీతో అత్యాధునిక డ్రోన్ యంత్రాలను పంపిణీ చేశారు. దీంతో తైవాన్ స్ప్రేయర్ల వల్ల కలిగే అనారోగ్యాలకు చెక్ పడింది.

**- మెరుగైన రోడ్డు రవాణా అభివృద్ధికి బాట**
బీపీ అగ్రహారం నుంచి తొట్టంబేడు మండలం కాసారం పంచాయతీ వరకు 7.5 కి.మీ రోడ్డును రూ.1.5 కోట్లతో నిర్మించారు. అలాగే పాపనాయుడుపేట నుంచి తొండమనాడు వరకు 27 కి.మీ రోడ్డును రూ.5 కోట్లతో అభివృద్ధి చేశారు.

**- పల్లె పండుగ 2.0తో గ్రామాల రూపురేఖల మార్పు**
పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం అంతటా సీసీ డ్రెయిన్లు, రోడ్ల పనులు శరవేగంగా కొనసాగుతూ గ్రామాలకు కొత్త రూపు తీసుకొస్తున్నాయి.

**- రైల్వే విమాన రవాణా అభివృద్ధికి కృషి**
కేంద్ర ప్రభుత్వ సహకారంతో శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధికి చర్యలు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబైకి డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తీసుకురావడంలో చురుకైన ప్రయత్నాలు చేశారు.

**- మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ**
ముస్లిం సోదరుల కోసం నమాజ్ వాల్ మినార్ నిర్మాణం, జమాత్ గ్రౌండ్ అభివృద్ధి, షాదిఖానా మరియు షాది మహల్ సుందరీకరణ వంటి పనులు చేపట్టి మైనార్టీల సంక్షేమానికి భరోసా కల్పించారు.

**- మౌలిక వసతుల విస్తరణ పల్లెలకు పటిష్టత**
రూ.2 కోట్ల నిధులతో డ్రైనేజ్ కాలువల సుందరీకరణ చేపట్టారు. గ్రామాల్లో బస్ షెల్టర్ల నిర్మాణంతో పల్లెటూరి ప్రయాణికులకు సౌకర్యం కల్పించారు.

**స్వచ్ఛత పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం**
రూ.50 లక్షలతో డ్రైనేజ్ కాలువల డీసెల్టింగ్ చేసి మున్సిపాలిటీని స్వచ్ఛంగా తీర్చిదిద్దారు. అలాగే రూ.2.70 కోట్లతో పారిశుద్ధ్య పనులు, డివైడర్లు, వీధిలైట్ల వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.

**- యువత భవిష్యత్తుకు బాటలు**
స్కిట్ కళాశాల పునఃప్రారంభానికి చర్యలు తీసుకుంటూ అనుసంధానానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. 35 ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించి 3,000కు పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

**- విద్యా సంక్షేమానికి తోడ్పాటు**
వసతి గృహాలకు రూ.60 లక్షలతో మరమ్మత్తులు చేపట్టారు. పాతబడిన అంగన్వాడీ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించారు.

**- ఆధ్యాత్మిక అభివృద్ధిలో కొత్త అధ్యాయం**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి విశేష కృషి చేశారు. హుండీ ఆదాయం గణనీయంగా పెరగడం పారదర్శకతకు నిదర్శనంగా నిలిచింది. శివరాత్రి ఉత్సవాలకు దేశవ్యాప్తంగా ప్రముఖులను ఆహ్వానించి శ్రీకాళహస్తి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు.
భక్తులకు విస్తృత సౌకర్యాలు
సర్వదర్శనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సామాన్య భక్తులకు సౌకర్యాలు కల్పించారు. మహిళా భక్తులకు చీరలు, సారెలు అందజేసి శివరాత్రి రోజున లక్ష మంది భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు.

**- గుడిమల్లం దేవాలయానికి ప్రత్యేక ప్రణాళికలు**
ఏర్పేడు మండలం గుడిమల్లం దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు దిశగా అడుగులు వేశారు.

**- ప్రజల ఆరోగ్యానికి బాసటగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి**
శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో 25 బెడ్లు, బెడ్‌సైడ్ లాకర్లు, భోజన సైడ్ ట్రాలీలు ఏర్పాటు చేశారు. ప్లాంట్ల రీనోవేషన్ చేసి రోగులకు రక్షిత తాగునీటి సదుపాయం కల్పించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డా., చంద్రప్ప




శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు తిరుపతి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు చంద్రప్ప నూతన ఆంగ్ల సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎదురైన సవాళ్లను అధిగమించి, రాబోయే రోజుల్లో మరింత ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత సక్రమ మార్గంలో నడుచుకుంటూ సమాజాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.
అలాగే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్య మరింత చేరువై, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర సంబరాల్లో నారాయణ పాఠశాల విద్యార్థుల సందడి

### నారాయణ పాఠశాల విద్యార్థులకు వాళ్ల తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జె. ఈశ్వరయ్య





కొత్త సంవత్సరం పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణంలోని నారాయణ పాఠశాలలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ ఈశ్వరయ్య గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య సందడిగా సాగాయి. నర్సరీ, పి%-%1, పి%-%2 తరగతులకు చెందిన బాల బాలికలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారులు చేసిన ఆకట్టుకునే డాన్సులు, రైమ్స్, ఆటపాటలు, సంగీత కార్యక్రమాలు హాజరైనఉపాధ్యాయులు, తల్లిదండ్రులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ సందర్భంగా నూతన సంవత్సర థీమ్‌కు అనుగుణంగా తరగతి గదులను రంగురంగుల బెలూన్లు, ఫ్లెక్సీలు, క్రియేటివ్ చార్టులతో అందంగా అలంకరించారు. చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు, హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.
విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా కవితల పఠనం, నూతన సంవత్సర సంకల్పాలపై చిన్న మాటలు, గేమ్స్ వంటి కార్యక్రమాలను కూడా నిర్వహించారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు, ఉత్సాహం నిండిన కళ్లతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ
"కొత్త సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో కొత్త ఆశలు, లక్ష్యాలను తీసుకురావాలి. చదువుతో పాటు సంస్కారం, సృజనాత్మకత కూడా పెంపొందేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి" అని తెలిపారు.
మొత్తానికి నారాయణ పాఠశాలలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు చిన్నారులకు మధుర జ్ఞాపకంగా నిలిచి, ఆనందోత్సాహాలతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం.శ్రీనివాసులు,ఆర్ ఐ. కిరణ్ , చందన పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు పారలు పంపిణీ




దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం తరపున ఇస్తున్న పారలను దమ్మపేట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంచడం తో పాటు వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించే ద ృష్టితో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2005 లో ప్రారంభించిన ఈ పథకం తో గ్రామీణ రోడ్లు, చెరువులు, కాలువల తవ్వకాలు, నీటి సంరక్షణ వంటి మౌలిక సదుపాయాల పనులను చేసే కార్మికులకు ఉపయోగపడే పార ను కార్మికులకు ప్రభుత్వం తరపున ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పసుమర్తి కుసుమాంబ, ధర్మసోతు పద్మ, రూపా రాంబాబు, గోళ్ళ భవాని క ృష?, పూనెం పోలమ్మ , చిన్నశెట్టి నాగలక్ష్మి, చాట్ల శ్రీనివాసరావు, దాసరోజు సరిత, బద్దె వెంకట లీల, దారా రమేష్, గ్రామస్తులు అత్తులూరి వెంకటరామారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, పండూరి వీరబాబు, దాసరోజు రామారావు, బద్దె రాంబాబు, చిన్నశెట్టి ముత్తు, పిట్టల శ్రీను, చిలకా శ్రీను, గొల్లపల్లి వెంకటేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న, మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ నూతన సర్పంచ్ దార రంజిత్.



చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తోగరు రజిత రమేష్ తొగరు కల్యాణి రవికుమార్ ల ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన రమేష్ గ్రామ సర్పంచ్ దార రంజిత్ స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరై లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి గ్రామంలో కొనసాగుతుందని పేద కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పం కాంగ్రెస్ పార్టీదని వారు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టారని ప్రతి గ్రామంలో పేదలు సంతోషంగా ఉన్నారని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప సర్పంచ్ బండి హరీష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్ వార్డు మెంబర్స్ దయ్యాల రాజు సింగరబోయిన కుమారస్వామి మురహరి శంకర్ ఊరుగొండ సునీత వెంకన్న మాజీ సర్పంచులు సిద్ధన మల్లేశం బండి బాలరాజు మాజీ ఉపసర్పంచ్ ఊరుగొండ లింగస్వామి పోతురాజు నరసయ్య మొగులోజు దామోదర్ సింగరబోయిన చేరాలు మొగులోజు బిక్షపతి మంగళగిరి సాంబయ్య రవి అశోక్ చంద్రమౌళి కారోబార్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలిగా గద్దె అనురాధ నందిగామలో ఘన స్వాగతం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా వెంకటేశ్వర స్వామి ప్రతిమతో సత్కారం



ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన గద్దె అనురాధ మొట్టమొదటిసారిగా నందిగామ నియోజకవర్గానికి విచ్చేయగా కూటమి మరియు తెలుగుదేశం పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఈ స్వాగత కార్యక్రమం అత్యంత ఆత్మీయంగా నిర్వహించారు ఈ సందరరేగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గద్దె అనురాధ శాలువాతో సత్కరించి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా అధ్యక్షురాలిగా ఆమె నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజల వరకు మరింత సమర్థంగా చేరాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ క ృష?కుమారి వివిధ హోదాల డైరెక్టర్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు కూటమి నేతలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా అధ్యక్షురాలికి అభినందనలు తెలిపారు నందిగామ నియోజకవర్గంలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు అందరి సమన్వయంతో పనిచేస్తామని వారు ఈ సందరరేగా స్పష్టం చేశారు